RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 236 పేజీలు - 08 శనివారం 19 జులై 2025

## ఔటర్‌పై లారీని ఢీకొన్న కారు

- ప్రమాదంలో ఐదురుగు దుర్మరణం

తొలి అక్షరం/హైదరాబాద్,జులై18:రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కారులో చిక్కుకుపోయిన మృతదేహాలను బయటకు తీశారు. మృతులను మాలోత్ చందులాల్ (29), గుగులోత్ జనార్దన్ (50), కావలి బాలరాజు (40), జాడ కృష్ణ, దాసరి భాస్కరరావుగా గుర్తించారు.








## రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే
# అధికారం

- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా...
- రాయలసీమ లిఫ్ట్ చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

తొలి అక్షరం/కొల్హాపూర్,జులై 18: పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు– దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా మిగతా2లో...



## పదేళ్లుగా మా బావను
# వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 18:గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొ న్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా మిగతా2లో...



2లో

## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

## వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు

- పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,జులై 18: వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్ల నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. మిగతా2లో...



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు
# ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

తొలి అక్షరం/రాయ్‌పూర్,జూలై 18: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మిగతా2లో...



2లో

## టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!

## ఒక్క కేసులోనూ ఆధారం
# చూపడం లేదు

- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు



తొలి అక్షరం/ఖమ్మం,జూలై18: తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మిగతా2లో...



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో
# భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం

తొలి అక్షరం/హైదరాబాద్,జులై 18: నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మిగతా2లో...

## హైడ్రా చర్యలతో
# అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



తొలి అక్షరం/హైదరాబాద్,జులై 18: హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని, చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు– చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు– స్థానిక మిగతా2లో...

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగు తుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. ఢిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మ కుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరి ంచడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకు ముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాల నేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి



**తొలి అక్షరం/నాగార్జునసాగర్,జులై18:** రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.

# టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!



**తొలి అక్షరం/హైదరాబాద్:జూలై 18:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు శుక్రవారం ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు కూడా పంపించారు. ఈ మేరకు తన రాజీనామాను ఆమోదించాలని ఈ లేఖల్లో అశోక్ గజపతిరాజు పార్టీ అధిష్టానాన్ని కోరారు. తాజాగా గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజును కేంద్రం నియమించింది. దీంతో ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అశోక్ తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పు లు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడిం చారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పం దించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగు తోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృ తులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగి సిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్ని జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్ఎంసి పరిథిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాల ని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

● తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 18:** జిల్లా వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ( ప్రింట్, ఎలక్ట్రానిక్) ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చినప్పటికిని ప్లాట్ లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు.ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి జర్నలిస్టులను ఆదుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మండల అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి మంచాల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, మొహమ్మద్ నబి, తదితరులు పాల్గొన్నారు.

# 5వ సారి పాల సెంటర్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బొగిగ రఘుకు బిఆర్ఎస్ పార్టీ తరుపున ఘన సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం డి రేపాక గ్రామ పంచాయతీ మదర్ డెయిరీ పాల సోసైటి చైర్మన్ గా 5వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయిన బొడిగే రఘు ఎన్నికను అడ్డగూడూర్ మండల పార్టీ తరుపున బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ లు శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువ నాయకులు గూడెపు పరమేష్ , సింగిల్ విండో డైరెక్టర్ ఎల్లాంల వీరస్వామి ,బిఆర్ఎస్ పట్టణ శాఖ ప్రధానకార్యదర్శి గజ్జెల్లి రవి, బిఆర్ఎస్ మండల నాయకులు పోలేపాక అబ్బులు, చిప్పలపల్లి నరేందర్ ,సూరారం రాజు, గూడెపు పరమేష్,పనుమటి సతీష్,కూతాటి గణేష్,బండారి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు. తదనంతరం నూతన చైర్మన్ రఘు మాట్లాడుతూ తన ఎన్నికకు సహాకరించిన డైరెక్టర్లకు సోసైటి సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినోత్సవం

● శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** మాజీమంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ చైతన్య పాతక ప్రజల బాధల గాథల ప్రతిధ్వని కరెంటు చీకట్లను పారదోలిన యోధుడు మొక్కవోని నిబద్ధత చెక్కుచెదరని సహసం ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకంట్ల జగదీశ్ రెడ్డిని హైదరాబాద్ లో అయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ లు.

# విద్యుత్ అధికారులు విధులలో నిర్లక్ష్యం చేయవద్దు

● బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీకృష్ణ యాదవ్

● క్యాత్రమోని నర్సింలు పార్థివ దేహానికి నివాళి



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** నిన్నటి రోజున కరెంట్ షాక్ తో ప్రాణాలు కోల్పోయిన జిల్లేడు చౌదరిగుడ మండలం గాలిగూడ గ్రామానికి చెందిన క్యాత్రమోని నర్సింలు మృతి బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింలు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యుత్ అధికారులు విధులలో నిర్లక్ష్యం చేయవద్దని, రైతుల ప్రాణాలతో చెలగాటమాడవద్దని సూచించారు. నర్సింలు కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.

# కుండపోత వర్షంలోను పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** కుండ పోతా వర్షంలో సైతం వర్షాన్ని లెక్కచేయకుండా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.శుక్రవారం రోజు బీబీనగర్ మండలం గుర్రాలదండీ గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు30లక్షల రూపాయలతో ఎస్సీసిఆర్ఆర్,8లక్షల రూపాయలతో జంపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు,40 లక్షల రూపాయలతో, ఎస్సీసిఆర్ఆర్ 5 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. వీరివెంట మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీని పీకేసి బీని పెడితే ప్రజలు బొందపెట్టారు

● భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గాంధీ భవన్లో ప్రెస్ మీట్లో మాట్లాడుతూ కేటీఆర్ ఖమ్మం వెళ్ళేముందు సూర్యాపేటలో మూడు ఫీట్ల మనిషి దగ్గర అగినట్టున్నాడు.రెండు వేసినట్టున్నాడు. మా పాలనకు రెండు సంవత్సరాలు అయిందని అన్నాడు.కేటీఆర్ వైట్ చాలెంజ్ కి ఎందుకు భయపడ్డాడు.ఆరోజు కేటీఆర్ వైట్ చాలెంజ్ కి వస్తే ఇన్ని అనుమానాలు ఉండకపోయేవి కదా! మీ పది సంవత్సరాల పాలన, మా సంవత్సరంన్నర పాలన గురించి మనమిద్దరం మాట్లాడుకుంటే సరిపోతుంది. కేటీఆర్ పిచ్చి ఆలోచనతో ఉన్నారు. కేటీఆర్ మూడు పూటల ప్రెస్ మీట్ పెట్టి జబ్బలు చరుచుకుంటున్నారు.కేటీఆర్ ప్రెస్ మీట్లో సామెతలు తప్పా ఏం లేవు. చిన్న అంశాన్ని పట్టుకొని హరీష్ రావు స్కేటింగ్ బోర్డుపై ఉరికివచ్చినట్టు వచ్చాడు. ఎలక్షన్లు, కలెక్షన్లు, కమిషన్ల కోసమే బీఆర్ఎస్ పార్టీ పెట్టారు.టీని పీకేసి బీని పెడితే ప్రజలు బొంద పెట్టారు. ఫోన్ ట్యాపింగ్ కి పేటెంట్ హక్కుదారులు కేసీఆర్, కేటీఆర్. ఇద్దరు కాంగ్రెస్ నేతలు తనని గుంజారని మిస్ ఇంగ్లాండ్ చెప్పిందా? ఆర్డినెన్స్ వచ్చినా రాకున్నా 42 శాతం సీట్లు బీసీలకు ఇస్తానని కేటీఆర్ చెప్పగలరా? కవితపై చిల్లర మల్లరగా మాట్లాడుతున్నా కుటుంబ సభ్యులు సపోర్ట్ చేయడం లేదు అంటున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.

# వందపడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేసి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకురావాలి:డివైఎఫ్ఐ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో వందపడకల ఆసుపత్రి త్వరితగతిన పూర్తి చేసి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకురావాలి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ బృందం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిని పరిశీలించిన తర్వాత మాట్లాడుతూ జూన్ 7 తారీఖున 2023న రెండు సంవత్సరాలు గడుస్తున్న 50 శాతం పనులు కూడా పూర్తి కాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. సదరు కాంట్రాక్టర్ను సంప్రదిస్తే 12 కోట్ల రూపాయల ఒకాయిలు పెండింగ్లో ఉన్నాయని బకాయిలు ఉండడంతో పనులు నత్తనడకన నడుస్తా ఉన్నాయని అన్నారు. చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉండడంతో సరైన వైద్య సదుపాయం లేక ఈ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పట్టణానికి వెళ్తా ఉన్నారని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తే వేలల్లో లక్షల్లో దండుకుంటా ఉన్నారని అన్నారు. వంద పడకల ఆసుపత్రి పూర్తయితే పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసి వంద పడకల ఆసుపత్రిని పూర్తిచేయాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేశారు.పరిశీలించిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నత్తి నరేష్, నాయకులు పల్లె శివకుమార్, బొమ్మగాని వెంకన్న, బండారు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# డోకె బాలకృష్ణ పార్థవదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తాజా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కూనూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,కూనూరు మాజీ సర్పంచ్ డోకె బాలకృష్ణ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అంతిమయాత్రలో పాల్గొన్న భువనగిరి తాజామాజీ శాసనసభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు కాజీపేటలో కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ పర్యటన



**తొలి అక్షరం/కాజీపేట జులై 18:** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట జంక్షన్ కు రానున్నారు. సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైల్లో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఆయనతోపాటు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్స తో కలిసి కాజీపేట జంక్షన్ కు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు చేరుకుంటారు. కాజీపేట నుంచి 1:45 నిమిషాలకు ప్రత్యేక వాహనాల్లో అయోధ్య పురం వద్ద నిర్మిస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సందర్శించనున్నారు. సందర్శన అనంతరం 3:30 నిమిషాలకు కాజీపేటకు చేరుకుని తిరిగి సికింద్రాబాద్ వెళ్ళనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# దళిత జర్నలిస్టుల కేసముద్రం మండల కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 18:** దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్, కో కన్వీనర్ అంబాల కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక శుక్రవారం హరిహర గార్డెన్లో కేసముద్రం మండల నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కేసముద్రం మండల గౌరవ అధ్యక్షుడు పందుల రవిచంద్ర, అధ్యక్షుడు జన్ను శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమారపు శ్రీరాములు, ఉపాధ్యక్షులు జగన్, కోశాధికారి మిట్ట గడుపుల మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, సభ్యులుగా మంద విక్రమ్, చంద్రగిరి వంశీ, ని ఎన్నుకోవడం జరిగింది.

# నూతనంగా బాధ్యతలు తీసుకున్న అధికారులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట జులై 18:** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలోరామన్నపేట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఏ రాములు రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డి నాగరాజు లను సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాజీ ఉపసర్పంచ్ కోనూర్ కృష్ణ కోట సుధాకర్ గురుకుశివ బొడ్డు సాలయ్య బొడ్డు శంకరయ్య కొమ్ము శేఖర్ మీర్జా అసలం బేగ్ లవణం సాయి మహమ్మద్ కరీం పోలగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పి రాధిక



**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 18:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పి. రాధిక బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆమెను ఘన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని ఆమె అన్నారు. మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సహకరించాలని అన్నారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా విధులు నిర్వహించిన కిన్నెర యాకయ్య చిన్న గూడూరు మండలానికి ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. అనంతరం నూతన ఎంపీడీవో పి రాధిక పలు సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు..

## నాగార్జున స్కూల్లో మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంభించిన ఎంఈఓ గవ్వ జ్యోతి



**తొలి అక్షరం/రామన్నపేట జులై 18:** రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ ను ఎంఈఓ గవ్వ .జ్యోతి సందర్శించారు.పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యానందిచడంలో భాగంగా ఏర్పాటు చేసినా మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంరంభించి ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు.విదార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతి నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు.ఎన్ ,ప్రిన్సిపాల్ రేణుక.ఎన్ ఉపాధ్యాయులు అక్రం,సంధ్య ,చందన స్వప్న,మనీషా,జయలక్ష్మి,విజయశ్రీ సిబ్బందిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ

**- ఎంపీపీయూఎస్ రామన్నగూడెం పాఠశాలకు విలువైన విరాళం**



**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 18:** రామన్నగూడెంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బెతమల్ల యాకన్న నాన్న వెంకటయ్య తల్లి భద్రమ్మ జ్ఞాపకార్థంగా ఎంపీపీయూఎస్ రామన్నగూడెం పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్‌లు మరియు ప్లేట్లు విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో మండల ఎంఈఓ రామ్మోహన్ యల్లారెడ్డి, PRTU సంఘం అధ్యక్షులు పూర్ణ చందర్, ప్రధాన కార్యదర్శి సంజీవ మహిపాల్ సర్, AAPC చైర్‌పర్సన్ భాగ్యమ్మ , సంధ్యా హెడ్ మిస్ట్రెస్ మంజుల ఉపాధ్యాయులు విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టబడినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల హితానికి కొనసాగు తున్న ఈ విధమైన కార్యక్రమాలు అభినందనీయం. అన్నారు

## వాహనాలకు సరైన పత్రాలు లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు

**- రామన్నపేట సీఐ ఎన్ . వెంకటేశ్వర్లు**




**తొలి అక్షరం/రామన్నపేట జులై 18:** రాచకొండ సిపి ఆదేశాను సారం ఈ రోజు అనగా తేది 18.07.2025 సాయంత్రం అందజ 05.30 గంటల సమయంలో రామన్నపేట గ్రామా శివారులో గరిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్ దగ్గర నాక బంది నిర్వహించగా సరి అయిన పత్రాలు నెంబర్ ప్లేట్ లేని 10 మోటార్ సైకిల్ ని సిజ్ చేయడం జరిగింది. ఇట్టి నాక బంది రామన్నపేట్ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు రామన్నపేట్ ఎస్సై డి.నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు. రామన్నపేట సిఐ ఎన్ .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సరి అయిన పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో బయట తిరగవద్దని లేని ఎడల చట్ట ప్రకారం చర్యలు తిసుకోనబడునని తెలిపినారు



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం: మంత్రి సీతక్క



**తొలి అక్షరం/ములుగు, జులై 18 :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ టి ఎస్ జె యు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షుడు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. సమావేశంలో టి ఎస్ జె యు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రత్ విజయాకర్, అదేవిధంగా టి ఎస్ జె యు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి రూ,5000 వేలు రూపాయలు ఆర్థిక సాయం

**● మోత్కూల గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్ట కుమార్**



**తొలి అక్షరం/నందిగామ, జులై 18:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గంలో నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామానికి చెందిన కప్పరి లక్ష్మమ్మ అనారోగ్యంలో ఆకస్మాత్తుగా మరిణించడం గ్రామ లో విషాదం నెలకొంది.సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్ట కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి అంత్యక్రియలకు రూ, 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం వెంటనే అందజేశారని తెలిపారు. లక్ష్మమ్మ ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ.ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్‌లో ఘనంగా మైసమ్మ బోనాలు

**● రాఘవేంద్ర కాలనీలోని బంగారు మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ● డప్పు చప్పులు పోతురాజుల విన్యాసాలతో ఘనంగా ప్రారంభమైన బోనాలు ఉత్సవాలు**

**● పలు కాలనీల నుంచి భారీగా తరలివచ్చిన మహిళలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** డప్పుల మోతలు పోతురాజు విన్యాసాలు డోలు భాజాలతో షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ లో రాఘవేంద్ర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, నోబుల్ పార్కు కాలనీ, క్రిస్టియన్ కాలనీ లలో మైసమ్మ బోనాలు అంగరంగ వైభవంగా ఊరేగింపుతో మొదలై అమ్మవారికి నైవేద్యంతో ముగిశాయి. అయితే నేటి సాయంత్రం బోనాల కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి రాఘవేంద్ర కాలనీ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు కాలనీలకు చెందిన మహిళలు భారీగా తరలివచ్చి ఆ బంగారు మైసమ్మకు బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఆ మైసమ్మ తల్లి దీవెనలు తమ కుటుంబం పై ఎల్లవేళలా చల్లగా ఉండాలని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవాల్లో వెంపటి పండు, కాశన్న టీచర్, చెట్ల నరసింహ ముదిరాజ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వావిలాల సుజీవన్, రాజశేఖర్ శర్మ,బైరమోని మహేష్, వెంపటి నాగేశ్వర్, వెంకటేష్ ఆర్టీసీ, చెట్ల వెంకటేష్ ముదిరాజ్, గుట్టు యాదవ్, సల్ల మహేష్ ముదిరాజ్, రావ్ రెడ్డి, బాలు ముదిరాజ్,రెడ్డిమోని శ్రీనివాస్, రాయల అజయ్, నాని వెంకట్, శ్రీను వంశీ, సికే శేఖర్, నరేందర్ రెడ్డి, ర్యాకల ఈశ్వర్, భూషణ్ ముదిరాజ్, నందిగామ జంగయ్య, నందిగామ శీను, మరియు పలువురు కాలనీవాసులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.



## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీలోకి పట్టణవాసులు...

**● తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రచ్చ యాదగిరి.**


బూరుగు వెంకటేశం

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 18:** చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి రామన్నపేట పట్టణానికి చెందిన రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి ని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, బూరుగు వెంకటేశం ను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదిక రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేనివిధంగా చేనేత వృత్తిదారులకే జియో టాగ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి పరిరక్షణతో పాటు పద్మశాలీయుల శ్రేయస్ కోసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. నియామకానికి కృషిచేసిన అధ్యక్షులు రాపోలు వీర మోహన్, ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కోశాధికారి జెల్ల రఘు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ, మండల పద్మశాలి సంఘం నాయకులు, వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నిజమైన ఉద్యమకారులను గుర్తించండి



**తొలి అక్షరం/రామన్నపేట జులై 18:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ఉద్యమకారులు తిరుగుబాటు చేసి అనేక పోరాటాల తోటి రాష్ట్రాన్ని సాధించి పెడితే నేడు అనేకమంది నకిలీ ఉద్యమకారులు ఉద్యమకారుల పేరుతో ముందుకు రావడం సిగ్గుచేటని ప్రభుత్వం వెంటనే నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు త్యాగాలు చేసినఉద్యమకాలను గుర్తించి నకిలీ ఉద్యమకారులను ఇంటికి సాగనంపాలని ఆయన డిమాండ్ చేశారు ఉద్యమంతో సంబంధం లేని వారు త్యాగాలు అంటే ఏమిటో తెలియని వారు నేడు ఉద్యమకారులుగా రంగ ప్రవేశం చేయడం నిజమైన ఉద్యమకారులను అవమాన పరచడమేనని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం పోలీసుల లాఠీ దెబ్బతిని తుపాకీ తూటాలకు త్యాగాలు చేసి జైలు జీవితాలు గడిపి జై తెలంగాణ అంటూ బలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను వెంటనే గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు


## కరపత్రాన్ని ఆవిష్కరించిన ప్రిన్సిపల్




**తొలి అక్షరం/రామన్నపేట జులై 18:** తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 20 ఆదివారం రోజున నల్లగొండలో నిర్వహించే యువకవి సమ్మేళనం మరియు సాహిత్య సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో సృజనాత్మక శక్తి పెంపొందించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు మరియు తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ 20జూలై ఆదివారం రోజున నల్లగొండలో యుటిఎఫ్ భవన్ లో ఉదయం 10 గం.లకు యువకవి సమ్మేళనం మరియు మ.1గం.ల నుండి సా.4గం.ల వరకు సాహిత్య సదస్సు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వాధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి , తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి, సాహితీవేత్తలు డాక్టర్ బెల్లి యాదయ్య, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ పగడాల నాగేందర్, డాక్టర్ నర్రా ప్రవీణ్ రెడ్డి,యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పెరుమాళ్ళ వెంకటేశం, యోగా గురువు మాదగాని శంకరయ్య, పెరుమాళ్ళ ఆనంద్, ఏబూషి నరసింహ పాల్గొంటారని అన్నారు. అదేవిధంగా యువకవి సమ్మేళనంలో పాల్గొన్న డిగ్రీ ,పీజీ విద్యార్థులకు బహుమతులు, సన్మానాలు అందజేస్తారు కావున యువకవి సమ్మేళనంలో పాల్గొనే విద్యార్థులు తమ కవితలను శనివారం ఉదయం వరకు సెల్ నెం.9848228004 కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె. చిన బాబు, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ బి కిషన్, డాక్టర్ ఎం రవీందర్ రావు, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు గోపికృష్ణ ,సాహితి మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు వేముల సైదులు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, తిరుమలేష్ , జి. ప్రసాద్ , జి. సాయి పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో రాధిక కలిసిన మండల ఎంఈఓ రామ్మోహన్, పలు సంఘాల నాయకులు





**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 18:** నూతన ఎంపీడీవో పి. రాధిక మర్యాదపూర్వకంగా శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్.మరియు ఎంఆర్సి సిబ్బంది కలిసి స్వాగతం తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం పి ఆర్ టి యు టి ఎస్ నరసింహులపేట మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు పూర్ణచందర్ కార్యదర్శి సంజీవ్. జిల్లా బాధ్యులు మహిపాల్ తోపాటు నూతన ఎంపీడీవోకు రాధిక కు ఘనంగా సాల్వతో సత్కరించారు

# ఘనంగా దాశరధి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు

● సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పద్య పఠన పోటీల నిర్వహణ ● నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి రత్నమాల




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 18:** ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలోని చిన్న గూడూరులో జన్మించిన దాశరధి కృష్ణమాచార్యులు అంచలంచలుగా గొప్ప కవిగా ఎదిగినారు. కావున వారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా చక్రవర్తుల రాధాకృష్ణ సాహితీ వేదిక వరంగల్ ఆధ్వర్యంలో మండలంలో వివిధ పాఠశాలలలో 8వ, తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పద్య పటన పోటీలు స్థానిక నెక్కొండ హైస్కూల్లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మండల విద్యాధికారి రత్నమాల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే తెలుగులో ఉన్నటువంటి పద్యాలను చక్కగా నేర్చుకొని పాడినట్లయితే వాటిలోని భావము అర్థమవడమే కాకుండా మంచి ఉత్సాహం కలుగుతుందని, అదేవిధంగా పద్యాలను పదేపదే వల్లే వేయడం వలన జ్ఞాపకశక్తి కూడా పెంపొందుతుందని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు భాష ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాష మధురమైనదని కమ్మనైనదని దీనిని చక్కగా నేర్చుకొని మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అదే విధంగా తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారుమండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 21వ, తేదీన జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు రావాలని సూచించారు. అనంతరం మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ రత్నమాల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా నెక్కొండ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు వ్యవహరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి,రంజిత్ కుమార్,భవాని, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ షాద్నగర్ 2025 - 26 సంవత్సరం నూతన కమిటీ ఎన్నిక

● ఏబీవీపీ షాద్ నగర్ నగర అధ్యక్షులుగా మధుసూదన్

● ఏబీవీపీ షాద్ నగర్ నగర కార్యదర్శిగా పాత్లావత్ నవీన్ నాయక్





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ జిల్లా షాద్ నగర్ నూతన నగర కమిటీ ప్రకటించడం జరిగింది. ముఖ్య అతిథిగా శంషాబాద్ జిల్లా కన్వీనర్ తెలగమల్ల చందు మాట్లాడుతూ 1949 జులై 9న ఆవిర్భవించి ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది. జ్ఞానం శీలం ఏకత – పరిషత్ ప్రత్యేకత ప్రతి యువకులలో దేశ భావజాలను దేశభక్తిని పెంపొందించడం విద్యార్థి పరిషత్ లక్ష్యం అని అన్నారు. ఈ దేశానికి మరో ఆర్మీ ఏదైనా ఉందంటే కేవలం అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు. మరియు నిరంతరం దేశం కోసం ధర్మం కోసం పనిచేసే సంస్థ ఏబీవీపీ అని న్నారు. అనంతరం నగర అధ్యక్షులుగా మధుసూదన్ నగర కార్యదర్శిగా పాత్లావత్ నవీన్ నాయక్ ని ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, ఈశ్వంత్,మనోజ్,పవన్ కళ్యాణ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీలో డ్రైడే ఫ్రైడే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో శుక్రవారం రోజున కమిషనర్ మరియు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు 2వ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం మరియు అన్ని వార్డులలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి నీటి తొట్లలో పూల కుండీలలో పాడైన కూలర్లలో నీటి నిల్వ ఉండకుండా పరిసరాలు శుభ్రంగా ఉండేట్లు చూసుకోగలరని ప్రజలకు తెలుపనైనది. నీటి నిల్వ వలన దోమలు వ్యాప్తి చెంది ప్రజలు మలేరియా టైఫాయిడ్ ఇతర రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని ప్రజలకు అవగాహన కల్పించనైనది. మరియు పారిశుద్ధ సిబ్బందికి సబ్బులు బట్టలు నూనె అందించనైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, మేనేజర్ బి జగన్ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఈ.వెంకటేష్, ఎస్. స్వామి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ డి.నరసింహ, పరిపాలన విభాగానికి సంబంధించిన, కె .కీర్తి మరియు వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, హరితహారం, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# జూలై 22న చలో భువనగిరి

● వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలు వృద్ధులు వితంతువులకు 2000 నుండి 4000 రూపాయల పెన్షన్ పెంపు కొరకై హలో విహెచ్పిఎస్ చలో బోనగిరి ● జూలై 22న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

● టీ రేపాకలో విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

● విహెచ్పీఎస్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీను ఆధ్వర్యంలో జరిగింది

● ముఖ్య అతిథులుగా ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం టీ రేపాకలో విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్ లు హాజరై మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భువనగిరి జిల్లా కేంద్రానికి రాబోతున్నారు కావున జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో విహెచ్పిఎస్ ఆసరా పెన్షన్ హక్కుల పోరాట సమితి నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్,విహెచ్పీఎస్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్,ఎరుకల మల్లయ్య గౌడ్,జీగారి మల్లయ్య,నాగసరం రాంనర్సమ్మ,పారుపల్లి అండమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# జూలై 22న తోలిదశ మలిదశ ఉద్యమకారులు గన్ పార్కు వద్ద దీక్ష



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** జులై 22 న గన్ పార్కు దగ్గర జరగబోయే కార్యక్రమానికి 33 జిల్లాలలో ఉన్న తెలంగాణ మలిదశ, తోలిదశ ఉద్యమకారులు విజయవంతం చేయగలరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని ఉద్యమకారుల దీక్ష. ఈ కార్యక్రమంలో పాల్గోని మన హామీలు మనం సాధించుకుందాం. ప్రతిఒక్క ఉద్యమకారుడు మరియు ఉద్యమ సంఘాల నాయకులు, తెలంగాణ వాదులు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీలకు అతీతంగా అందరు పాల్గోని విజయవంతం చేయగలరని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి అన్నారు.

# రోడ్డును తవ్వారు పూడ్చడం మరిచారు

● ప్రమాదకరంగా మారిన మున్సిపల్ వాటర్ వాల్స్ ● వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేశారు ● బి.ఆర్.ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు ముస్తాల ఆనంద్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని తారకరామానగర్ కృషి ఐటిఐ వెనుక భాగంలో త్రాగునీటి సరఫరా కోసం మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది,రోడ్డును సంవత్సరం క్రితం రోడ్డును అడ్డంగా తవ్వి వాటర్ సప్లైవాల్ ను పూర్తి చేశారు. రోడ్డును తవ్వి పూర్చక పోవడంతో పైపు తేలి వాహనదారులకు పాదాచారులకు, కాలనీ నుంచి స్కూలుకు వెళ్లే పిల్లలకు ప్రమాదకరంగా మారింది. వార్డు ప్రజలు ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించడం లేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. రోడ్లు వ్యవసాయ మార్కెట్ వైపు వెళ్లే 40 ఫీట్ రోడ్డు పక్క భాగము నుండి అర్బన్ కాలనీ ఇతర కాలనీలకు ఇండోర్ స్టేడియంలో ఉన్న వాటర్ ట్యాంకర్ నుండి నీళ్లు పోయే పైపులైన్ సీసీ రోడ్డు పగిలి ఉన్నా కానీ మున్సిపల్ అధికారులు పట్టించుకోలేని పరిస్థితుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా గత ప్రభుత్వం సీసీ రోడ్లను నిర్మించినప్పటికీ వాటి ఇరువైపులా మొరము కానీ మట్టి కానీ పోయకుండా వదిలివేశారు. సీసీ రోడ్ల కింద భాగంలో వాటర్ లైన్ సీసీ రోడ్డు పగిలి పైప్ లైన్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కృషి ఐటిఐ కాలేజ్ వెనుక భాగంలో నిర్మించిన ఇండ్లకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు, కౌన్సిలర్లకు, స్థానిక రాజకీయ నాయకులకు వివరించిన కానీ పట్టించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మూడు సంవత్సరాలు గడిచిన మోరీలను నిర్మించడం లేదని వారి బాధని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్లు, మోరీలు శిథిలావస్థకు చేరి దుర్వాసన విరజల్లుతుందని మోరి శిథిలావస్థకు చేరుకోవడం తో దుర్వాసన లేచి దోమలు ఈగలు విపరీతంగా పుట్టుకొచ్చి అక్కడి ప్రజలు వాటి వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. ఇది ఇలా ఉందని బోరుమని అధికారులకు చెప్పుకున్నా కానీ మున్సిపల్ అధికారులు సందర్శించినప్పటికీ తగిన చర్య తక్షణమే తీసుకోకుండా ఇట్టి సమస్యని మరుగునపెట్టి ప్రజలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అక్కడి వార్డు ప్రజలు వారి సమస్యను వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు




**తొలి అక్షరం/రామన్నపేట జులై 18:** ఇంద్రపాలనగరం గ్రామంలో రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు ఇందిరమ్మ ఇండ్ల పనులను ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను పరిశీలించినారు ఎంపీవో రావుఫ్ అలీ, పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి రసూల్, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బందిలు కలరు.

# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీధర్ వర్మ ముదిరాజ్

## - నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా రంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీధర్ వర్మ ముదిరాజ్ ను రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ నియమించడం జరిగింది. ముదిరాజ్ కుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ ముదిరాజుల అభివృద్ధికి తోడ్పడుతూ ముదిరాజులను రాజకీయ చైతన్యం వైపు నడిపించాలని కోరుకుంటూ తక్షణమే ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా విధులు ప్రారంభించాలని కోరుకుంటున్నట్లు ఉప్పర వేణి రంజిత్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ముదిరాజ్ పోరాటసమితి తెలిపారు.

# మిద్దెపాక ఎల్లమ్మకు నివార్పించిన జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 18:** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం 43వ, డివిజన్ తిమ్మాపురంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు , బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ( బి ఎస్ ఐ ) సెంట్రల్ కమిటీ మెంబర్ మిద్దెపాక ఎల్లయ్య తల్లి మిద్దెపాక ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించగా, పార్థివదేహానికి పూలమాల వేసి నివాలర్పించిన అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల అరుణ్ కుమార్, హనుమకొండ జిల్లా కోశాధికారి మంత్రి చాణక్య, పర్వతగిరి మండల కన్వీనర్ వల్లందాస్ వెంకన్న, సంగెం మండల మెంబర్ ముజ్జిగ అనిల్ రావు,కళా వెంకట్, దాసరి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు అండగా నిలుస్తున్న టీఆరెఎస్ పార్టీ నాయకులు

● మృతుడి కుటుంబానికి రూ,5000 వేలు ఆర్థిక సహాయం ● మోత్కూల గూడ గ్రామ పంచాయతీ టీఆరెఎస్ పార్టీ అధ్యక్షులు జెట్ట రమేష్



**తొలి అక్షరం/నందిగామ, జులై 18:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గంలో నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామానికి చెందిన కప్పరి లక్ష్మిమ్మ అనారోగ్యంలో ఆకస్మాత్తుగా మరిణించడం గ్రామ లో విషాదం నెల కొంది .సమాచారం తెలుసుకున్న టీఆరెఎస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి రూ, 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మమ్మ ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జులై 22న జరిగే వికలాంగుల పెన్షన్ దారుల గర్జనకు రావాలీ

**- ముఖ్య అతిథిగా హాజరైతున్న మంద కృష్ణ మాదిగ**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో హల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులు, వికలాంగులు, మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జూలై 22 న నిర్వహించ తలపెట్టిన ఛలో భువనగిరి పెన్షన్ దారుల గర్జనకు రావాలని కోరుతూన్నారు.

## మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కల్లూరి రామచంద్రారెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి శుక్రవారం రోజున మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీష్ రెడ్డికి జన్మదినం సందర్భంగా హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి మరియు మాజీ మదర్ డైరీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి రెడ్డిలు పాల్గొన్నారు.

## రైతు నేస్తం పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ 6వ వార్షికోత్సవం

**- పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్పసన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18: రైతు నేస్తం పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ?? వ వార్షిక మహాసభలో రైతు సంఘాలు మరియు అందులోని సభ్యులను ఉద్దేశించి రైతుల అభివృద్ధి గురించి ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. వివిధ గ్రామాల రైతులు,పాలక వర్గ సభ్యులు మరియు రైతు నేస్తం ఉద్యోగులు పాల్గొనడం జరిగింది .

## కొత్త రేషన్ కార్డులు మంజూరు: కలెక్టర్ ఎం హనుమంతరావు




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ నిరంతరం ప్రక్రియ. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయి. పేదలకు ప్రభుత్వం రేషన్ షాప్ లో సన్న బియ్యం అందిస్తుంది. ఆలేరు నియోజకవర్గంలో మొదట ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, తరువాత ఇందిరా మహిళ శక్తి క్రింద మహిళకు వడ్డీ లేని రుణాలు,ఇప్పుడు రేషన్ కార్డులు జారీ అయ్యాయి. ప్రతి ఒక్క పేద వ్యక్తి సన్న బియ్యంతో అన్నం తినాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది.

# అక్రమంగా భూమి పట్టా చేపించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- కోర్టును మోసం చేసి దళిత కుటుంబ భూమిని అక్రమంగా ఎక్కించుకున్న వారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- దళిత కుటుంబంతో మానుకోట తహసిల్దార్ ఆఫీసు ఎదుట భారీ ధర్నా నిర్వహించారు
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమ నాయక్ డిమాండ్




తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 18: రజలిపేట గ్రామం బేతోలు శివారులోని సర్వే నంబర్ 208/సి లోని 1 ఎకరం ఒక గుంట భూమిని, 208 సర్వే నంబర్ ను అక్రమంగా ఎక్కించుకున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ శుక్రవారం మహబూబాబాద్ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ గద్దల మల్లయ్య సన్నాఫ్ వెంకటయ్య , గద్దల ఎర్రమ్మ వైఫ్ ఆఫ్ రాములు కులం: ఎస్సీ మాదిగ, గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా 208,208/సి సర్వేనెంబర్ లోని 2 ఎకరాల 8 గుంటల భూమిని బిడ్డల పెళ్లిళ్ల కోసం ఆకుల జనార్దన్ అమ్మడానికి 2012 లో భయానా రూపంలో 5 లక్షల రూపాయలు మాత్రమే తీసుకున్నారూ, కొన్ని సంవత్సరాలు గడుస్తున్న కూడా మొత్తం డబ్బులు మాకు చెల్లించలేదు. కొన్ని రోజుల తర్వాత చూసి చూసి కోర్టు ద్వారా ఆకుల జనార్ధన్ నోటీసులు ఇప్పించడం జరిగింది. ఆ యొక్క భూమిని వారి ఇద్దరి కూతుర్ల పైన గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఆ తర్వాత ఆకుల జనార్ధన్ మమ్ములను మోసం చేసి, మాకు సమాచారం ఇవ్వకుండానే పూర్తి డబ్బులు ఇవ్వకుండానే 2 ఎకరాల 8 గుంటల భూమిని ఫోర్జరీ సంతకాలతో కోర్టును సైతం మోసం చేసి,రెవెన్యూ అధికారులను సైతం మోసం చేసి, కోర్టు ఇచ్చిన సర్వే నంబరు కాకుండా ,రెవెన్యూ అధికారులకు నకిలీ పత్రాలతో 208,208/సి నంబర్లను రైతుల భూమిని మార్చి రెవెన్యూ అధికారులకు తప్పుదోవ పట్టించి, కోర్టు ఇచ్చిన సర్వే నెంబర్ కాకుండా ఈ నెంబర్లతో ఎక్కించుకున్నాడు. అదే కాకుండా,హద్దులు లేకుండా ఫేక్ మ్యాప్ లను సృష్టించి తన పేరు మీద 2 ఎకరాల 8 గుంటల భూమిని ఎక్కించుకున్నాడు పైగా ఇదే భూమిని అదే గ్రామానికి చెందిన కత్తుల ఎలెందర్ పేరు మీద ఎక్కించాడు. దళిత భూమిని బీసీ వ్యక్తి కొన్నట్టుగా సృష్టించి మళ్ళీ మరో దళితునికి తక్షణమే ఎక్కించాడు. మళ్ళీ ఈ ఎలేందర్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రధాన అనుచరుడు ఎడ్ల మహేష్ పై ఎక్కించాడు. ఇట్టి భూమిపై సమగ్ర విచారణ జరిపించి కోర్టును సైతం మోసం చేసిన ఆకుల జనార్ధన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,కత్తుల ఎలందర్ తో పాటు ఎడ్ల మహేష్ ల క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు గద్దల మల్లయ్య,ఎర్రమ్మ,చుంచు సరిత,రాములు, నాగమ్మ, గద్దల కృష్ణ,జ్యోతి, ఎల్ హెచ్ పీఎస్ జిల్లా నేతలు సోమోజీ, చంద్ర శేఖర్,జవహర్ లాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

- మహిళలకు ఈ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు బతుకమ్మ పండుగే
- మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
- మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్







తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 18: శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజ్, రుణాలు లోన్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. మహిళలను కొటీశ్వరుల్ని చేయడమే లక్ష్యమని అన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల, బస్సులు, పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యత, అప్పగించి వారికి తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో 4 మండల సమాఖ్యలు, 204 గ్రామా సంఘాలు, 5243 స్వయం సహాయక బృందాలకు 55,278 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాంకు లింకేజి ద్వారా (3033) గ్రూపులకు 241.58 కోట్ల రూపాయల ఋణాలు మంజూరి (10652) గ్రూపులకు 11.58 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడమైనదని,2410 ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయడమైనదని, 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ లు ఏర్పాటు చేయడమైనదని 1 మిల్క్ పార్లరు, మొబైల్ ఫిష్ విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని, 1 ఆర్.టి.సి బస్సు మహబూబాబాద్ మండలానికి మంజూరి అయినదని నెలకు రూ. 69,468/- అద్దె సంబంధిత మండల సమాఖ్యకు చెల్లించుట జరుగుతున్నదని, (35,206) స్కూల్ యూనిఫాంలు (241) మంది మహిళా టైలర్లతో కుట్టించడం జరిగిందని, లోన్ బీమా క్రింద (31) క్లెయిమ్ లకు గాను 27.43 లక్షల రూపాయలు మంజూరి చేయడమైనదని, సంఘ సభ్యురాలు ఏదైనా కారణంచే చనిపోయిన ఆమె అప్పు గరిష్టంగా 2.00 లక్షల వరకు మాఫీ చేయబడునని ప్రమాద భీమా క్రింద (4) క్లెయిమ్ కు గాను రూ.40.00 లక్షలు మంజూరి చేయడమైనదని (సంఘ సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోయిన / శాశ్వత అంగవైలక్యం (100%) జరిగితే, రూ.10.00 లక్షల వరకు మంజూరి చేయబడునని అమ్మ ఆదర్శ పాటశాల కమిటి చైర్మన్ గా మహిళా సంఘ సభ్యులను నియమించి (34) స్కూల్లలో 2.98 కోట్ల రూపాయలకు సంబంధించిన నిర్మాణ మరియు నిర్వహణ పనులను అప్పగించడం జరిగిందన్నారు. 14 మార్కెటింగ్ సెంటర్ల ద్వారా రభీ- 2025 సీజన్లో 1.54 లక్షల క్వింటాళ్ళ వడ్లు కొనుగోలు చేయడం ద్వారా 50.84 లక్షల రూపాయలు కమిషన్ పొందడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, ఎం.పి.డి.ఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డ్ సాధించిన మాస్టర్ చావా తారక్ నందను అభినందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 18: ఆట పాటలు ఆడుకునే చిన్న చిన్న వయసులోనూ అందరి పిల్లల కంటే భిన్నంగా ఐదు సంవత్సరాలకే ప్రపంచ బాలమేధావిగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రపంచ స్థాయి మేధాశక్తిలో గుర్తింపు తీసుకొస్తున్న ఆదర్శ బాలుడు భువనగిరికి చెందిన డాక్టర్ చావా రాజ్ కుమార్ డాక్టర్ చావా అశ్లేష కుమారుడే మాస్టర్ తారక నందా. ప్రపంచ గుర్తింపు తీసుకొస్తూ తోటి చిన్న పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్న అబాల మేధావి వివరాలు తెలుసుకోవాల్సిందే. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని ప్రఖ్యాత శ్రీ ఆర్ కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు డాక్టర్ చావా ఆశ్లేషల కుమారుడు మాస్టర్ చావా తారక్ నంద ఐదవ సంవత్సరంలోనే అతి తక్కువ సమయంలో మొత్తం దేశాలు వాటి రాజధాని నగరాల పేర్లు అనర్గళంగా చెప్పటంతో వరల్డ్ రికార్డు సృష్టించాడు. గత ఏడాది 100 దేశాల పేర్లు మరియు వాటి రాజధాని నగరాల పేర్లు చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ను తారక్ తన ఖాతాలో వేసుకోగా ఇప్పుడు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి మరొక అవార్డ్ అందుకున్నాడు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, డీసీపీ అక్షాంశ్ యాదవ్ చిన్నారికి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటపాటలు ఆడుకునే వయసులోనే ప్రపంచ ఘనతను సాధిస్తున్న బాల మేధావి తారక్ నంద భవిష్యత్తులో దేశానికి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చే గొప్ప శాస్త్రవేత్తగా రూపుదిద్దుకోవడం ఖాయమని అన్నారు. చిన్నారి ప్రతిభకు పట్టుదలకు అంకితభావానికి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో మైలురాళ్లను అధిగమించాలని వారి ప్రయాణము విజయవంతం సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తల్లిదండ్రులు గురువులు అందిస్తున్న ప్రోత్సాహానికి ఇది నిదర్శనమని అన్నారు. ఇంత చిన్న వయసులో ఈ అవార్డు సాధించడం చాలా గొప్ప విషయం అని ఎంతో కృషి మరియు పట్టుదల వలనే ఇది సాధ్యం అవుతుంది అని ప్రశంసించారు. దీని కొరకు బాబు ను ట్రైన్ చేసిన తల్లిదండ్రులను వారు అభినందించారు. ముందు ముందు ఇంకా మంచి విజయాలు సాధించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా అడుగులు వేసేందుకు ప్రయత్నించాలని తెలియజేశారు.

# గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం

- షాద్ నగర్‌లోని 2వ,14వార్డులలో భవాని మాత, మైసమ్మ బోనాలు
- పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనమని బోనాల సమర్పణ వల్ల గ్రామ దేవతలు శాంతించి అంటువ్యాధులు రాకుండా కాపాడుతారని ప్రజల యొక్క విశ్వాసమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని 14వ వార్డులో భవాని మాత బోనాలు,2వ వార్డ్ లో మైసమ్మ బోనాల ఊరేగింపు సందర్భంగా అమ్మవారి బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారి ఆశీర్వదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్స్ బచ్చలి నర్సింహా,చెట్ల పావని నర్సిములు,నాయకులు సుజీవన్,PACS డైరెక్టర్ శ్రీనివాస్,దినేష్ సాగర్, కాశన్న సార్, పాండు,సల్ల మహేష్, చెరుకు శివ, నడికుడ సంతోష్,గుడ్డు యాదవ్,సుధీర్, గోపాల్ ,జీజో, చెట్ల జంగయ్య, పిట్టల నరసింహ,కొండం మల్లేష్, మంగ శ్రీశైలం,పిట్టల మల్లేష్,రాజు, కుమార్,నరేష్,ప్రవీణ్ అల్లాడ,గణేష్,చెరుకు మల్లేష్, మంగ శివ,శేఖర్,యాదయ్య, గోపాల్ గౌడ్, బైరాముని మహేష్, అజయ్, నరేందర్ రెడ్డి, ఆర్వి రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తతే రక్షణ
- షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెట్ట మహేందర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** షాద్ నగర్ కాంగ్రెస్ యువ నాయకులు జెట్ట మహేందర్ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అంటూ పలు సూచనలు విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు, రైతులు, మూగ జీవాల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. వానాకాలం సందర్భంగా గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగిపడడం, విద్యుత్ వైర్లు తెగిపడడం, తీగలు కిందకు వాలిపోవడంతో విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. రైతులు ఇప్పటికే జోరుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ బావుల మోటార్లు, స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని తెలుపుతున్నారు.షాద్ నగర్ పట్టణ ప్రజలందరికీ తెలియజేస్తున్నాను.

# పెండింగ్ పనులకు త్వరితగతిన నిధులు మంజూరు చేసిన జోనల్ కమిషనర్

- కృతజ్ఞతలు తెలిపిన పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు




**తొలి అక్షరం/సంగారెడ్డి జులై 18:-** పటాన్చెరు డివిజన్ పరిధిలో పెండింగులో ఉన్న అభివృద్ధి పనుల నిమిత్తం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డేని SC శంకర్ నాయక్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. పటాన్చెరు డివిజన్ పరిధిలోని పని కాలనీలలో నిధులు మంజూరు కాక అభివృద్ధి పనులు పెండింగ్లో ఉండడం జరిగింది. కాగా పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఇటీవల నూతనంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నియమితులైన శ్రీ హేమంత్ బోర్కడేని కలిసి సమస్యను విన్నవించడం జరిగింది. 113వ డివిజన్ పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలుకాలనీలలో అత్యవసరమైన స్ట్రామ్ వాటర్ నాలా వ్యవస్థ,పార్కుల అభివృద్ధి లాంటి పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ ని కోరడం జరిగింది.అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి, సత్వరమే పనులు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. GHMC SC శ్రీ శంకర్ నాయక్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకే GHMC వ్యవస్థ ఉందని,అందుకొరకు ఉన్నత స్థాయిలో ఉన్న అధికారుల నుండి కింది స్థాయిలో ఉన్న వారి వరకు సమన్వయంతో పని చేస్తేనే ప్రజలకు ఉన్నతమైన స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం సాధ్యమవుతుందని అన్నారు.సమస్య తెలియజేయగానే స్పందించి, వెంటనే పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్న జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# కొల్లాపూర్ నియోజకవర్గం పర్యటనలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కొల్లాపూర్ నియోజకవర్గంలోనీ పెంట్లవెల్లి మండలం జటప్రోల్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** నాగర్ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలోనీ పెంటవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి అండగా ఉంటామని, ఆ దిశగా కొల్లాపూర్‌కు అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. కొల్లాపూర్ అభివృద్ధిపై మంత్రి దామోదర రాజనర్సింహాతో సమీక్షించాక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్ లు, ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల, సైడ్ డ్రైనేజ్,సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ

- మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 18:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డ్ నందు వివేకనంద సెంటర్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు మంజూరైన సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో నూతన రోడ్ల నిర్మాణ,సైడ్ డ్రైనేజ్, సెంట్రల్ లైటింగ్ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసినా మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్షమని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు,నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు,వార్డు ప్రజల సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. జిల్లా నాయకులు, పట్టణ నాయకులు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు కార్యకర్తలు ,తదతరులు పాల్గొన్నారు.

# మా తడాఖా చూపించామంటారా..?

- ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ ఇద్రిస్
- దాడులు దౌర్జన్యాలు సరికావన్న మాజీ ఎంపీపీ



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** వాస్తవాలు రాసే విలేకరులపై దాడులు దౌర్జన్యాలు సరిగావని సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపీ వాహనాన్ని రసం చేసిన ఘటనలో పోలీసులు సద్వాల చర్యలు తీసుకోకపోతే తమ తడాఖా ఏమిటో త్వరలోనే చూపిస్తామని ఆ తర్వాత మా బాధ్యత ఉండదని ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ ఇద్రిస్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన జర్నలిస్ట్ కేపీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కేపీని శాలువ పూలమాలలతో సత్కరించి సమాజ మంచి గురించి మరిన్ని కఠినమైన వార్తలు రాయాలని అందరి ముసుగు తీయించాలని అసాంఘిక శక్తుల ఆటలు కట్టించాలని దానికి తమ వంతు అండ ఉంటుందని పేర్కొన్నారు. సంఘటన జరిగి ఐదు రోజులు గడిచినప్పటికీ ఇంకా నిందితులు దొరకకపోవడం విచారకరమని కేపీకి మద్దతుగా త్వరలోనే భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎవరో బెదిరిస్తే దాడులు చేస్తామంటే తమ చేతులు కట్టుకుని కూర్చోలేమని త్వరలోనే అన్ని వర్గాలతో కలిసి సమాలోచనలు జరిపి పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకుపోతున్నామని హెచ్చరించారు.

# హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై నకబందీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ పరిధిలోని హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నకబందీ నిర్వహించారు.

# పలు హాస్టల్‌లో వైద్య శిబిరాలు: డాక్టర్ కవిత





**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 18:** కస్తూర్బా బాలికల . బీసీ ఎస్సీ హాస్టల్‌లో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిబిరం ఏర్పాటు చేశారు. దంతాలపల్లి మండల డాక్టర్ వైద్యాధికారి కవిత.నేతృత్వంలో 96మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.పరీక్షల సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చలికాలం కారణంగా విద్యార్థుల వద్ద చిన్న జబ్బులు ఉన్నవారికి పలు సమస్యలపై ప్రత్యేక మందులు అందించారు. హాస్టల్ వంటగదిని పరిశీలించి వంటసామాగ్రి నిర్వహణపై వంట సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి న వార్డెన్ సూచనలు ఇచ్చారు మంచి ఆహారం, శుభ్రమైన వాతావరణం అందించ డంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. హెచ్ వి. సుజాత. డాక్టర్ అన్వేష్.ఏఎన్ఎంలు ప్రసన్న కుమారి. కృష్ణవేణి సునీత. ఆశ వర్కర్లు, తో పాటు పలు వార్డెన్లుసిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి యాప్ సేవలు వినియోగించుకుని పోలీసు భద్రత పొందండి



**తొలి అక్షరం/కడప జులై 18:-** శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత,ప్రాధాన్యత గురించి శుక్రవారం కడప నగరంలోని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'శక్తి' టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలు కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా ఎస్.ఐ శాంతమ్మ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# సాయిపల్లవిని సీతగా తీసుకుంది అందుకే!

భారతీయ సినీ పరిశ్రమలో క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే రావణుడి పాత్రలో యశ్ నటిస్తుంటే.. హనుమంతుడిగా సన్నీ డియోల్ కనిపించనున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఎప్పటికప్పుడు మేకర్స్ పంచుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక పాత్రలు పోషించిన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవిని తీసుకోవడం వెనుక ఉన్న కారణాన్ని మేకర్స్ వెల్లడించారు. రాముడిగా రణ్‌బీర్‌ను తీసుకోవడానికి కారణం ఆయన గొప్పగా నటించే నైపుణ్యం, ప్రశాంతమైన వ్యక్తిత్వం అని తెలిపారు. అలాగే సీతా దేవిగా సాయిపల్లవిని తీసుకోవడానికి కారణం ఆమె గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండటం, అందం కోసం సర్జరీలు చేయించుకోకపోవడం అని మేకర్స్ పేర్కొన్నారు. కృత్రిమం కన్నా సహజ అందమే బాగుంటుందనే సందేశం ఇచ్చినట్లు ఉంటుందని టీమ్ రామాయణ తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్ రామాయణపై అంచనాలను భారీగా పెంచేసింది. ఈ చిత్రం రెండు భాగాలుగా రానున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటి పార్ట్ 2026 దీపావళికి విడుదల కానుంది. అలాగే రెండో పార్ట్ 2027 దీపావళికి వస్తుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.




# అందుకే సినిమాలకు 13 ఏళ్లు దూరం: జెనీలియా

హీరోయిన్ జెనీలియాకు సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో ఫుల్ పాపులారిటీ సొంతం చేసుకున్న బ్యూటీ.. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అనేక హిట్ చిత్రాల్లో సందడి చేశారు. బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు అమ్మడు. కెరీర్ పీక్స్ లో ఉన్న టైమ్ లో బీటౌన్ హీరో రితేశ్ దేశ్ ముఖ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న జెనీలియా.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమయ్యారు. ఇప్పుడిప్పుడే 13 ఏళ్ల తర్వాత సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్ గా ఆమె బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ యాక్ట్ చేసిన సితారే జమీన్ పర్ సినిమాలో కనిపించి సందడి చేశారు. జూన్ 20వ తేదీన రిలీజ్ అయిన ఆ సినిమా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇప్పుడు లాంగ్ గ్యాప్ తర్వాత జూనియర్ మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నారు. వ్యాపారవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా డెబ్యూ మూవీతో సందడి చేయనున్న ఆ సినిమాలో జెనీలియా కీలక పాత్ర పోషించారు. నేడు ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాగా.. తాను ఇన్నేళ్ల పాటు ఇండస్ట్రీకి ఎందుకు దూరంగా ఉన్నానో తెలిపారు జెనీలియా. పిల్లలు, భర్తతో బిజీగా ఉండటం వల్ల మూవీస్ లో నటించలేదని చెప్పిన ఆమె.. మీ (సుమ) లాగా తనకు బ్యాలెన్స్ చేయడం రాదని నవ్వుతూ అన్నారు. తాను ఈ గ్యాప్ లో ప్రొడ్యూసర్ గా మారానని వెల్లడించారు. ఓ ఫుడ్ కంపెనీ కూడా స్టార్ట్ చేశానని, డిఫరెంట్ లైఫ్ అని తెలిపారు జెనీలియా. "జూనియర్ లో నాది ముఖ్యపాత్ర కాబట్టి ఆ సినిమాలో నటించాను. యాక్టర్ గా కష్టపడాలని ఉంటుంది. కానీ ఛాన్స్ రావాలి కదా. అప్పుడే ప్రూవ్ చేసుకుంటాం. ఇప్పుడు నాకు ఆఫర్ చేశారు. నేను అందుకే 100 శాతం కష్టపడ్డా. కష్టపడాలి కూడా" అని చెప్పారు. ఆ తర్వాత తన బొమ్మరిల్లు మూవీ కోసం మాట్లాడారు. ఆ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ లోని పిక్ ను హోస్ట్ చూపించగా.. తాను బొమ్మరిల్లు సీక్వెల్ కోసం రెడీ అని తెలిపారు. బొమ్మరిల్లు రీ రిలీజ్ కు ఇక్కడ లేనని అన్నారు. కానీ తెలుసని అన్నారు. అయితే జూనియర్ సినిమాలో తనది స్పెషల్ రోల్ అని చెప్పారు. అందులో నటించడం అదృష్టమని వెల్లడించారు.



# పక్కా ప్లాన్ తో చరణ్..

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్.. రీసెంట్ గా గేమ్ ఛేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. పొలిటికల్ యాక్షన్ జోనర్ లో కోలీవుడ్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు గ్రాండ్ గా నిర్మించారు. సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో మూవీ విడుదలైంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా డిజాస్టర్ గా మారింది. ఆర్ఆర్ఆర్ తర్వాత సోలోగా చరణ్ నటించిన మూవీ కావడంతో అంతా మంచి హోప్స్ పెట్టుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయింది. రామ్ చరణ్ ఫ్యాన్స్ తీవ్రంగా ఫీలయ్యారు. తమ హీరో మూడు సంవత్సరాల టైమ్ వేస్ట్ అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ దాన్ని మర్చిపోయి ఇప్పుడు వరుస సినిమాలతో వచ్చి.. తమ ఫేవరెట్ హీరో మంచి హిట్స్ అందుకోవాలని అంతా ఆశిస్తున్నారు. అదే సమయంలో చరణ్ కూడా పక్కా ప్లాన్ తో మందుకెళ్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. శరవేగంగా సినిమాలు కంప్లీట్ చేసి.. థియేటర్స్ లో సందడి చేసేలా సిద్ధమవుతున్నారని సమాచారం. అయితే ఇప్పుడు చరణ్.. పెద్ది మూవీలో యాక్ట్ చేస్తున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు జెట్ స్పీడ్ లో జరుగుతోంది. స్పోర్ట్స్ కమ్ రూరల్ డ్రామాగా రూపొందుతున్న పెద్ది మూవీకి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే మంచి రెస్పాన్స్ అందుకుంది. వచ్చే ఏడాది మార్చి 27వ తేదీన సినిమాను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ కొద్ది నెలల క్రితం అనౌన్స్ చేశారు. అయితే ఆ మూవీ షూటింగ్ ను 2025 చివరికల్లా కంప్లీట్ చేయాలని చరణ్ గట్టిగా ఫిక్స్ అయ్యారని తెలుస్తోంది. రిలీజ్ డేట్ విషయంలో ఎలాంటి వాయిదా పడకుండా చూడాలని ఇప్పటికే మేకర్స్ కు చెప్పినట్లు సమాచారం. పెద్ది షూటింగ్ కంప్లీట్ చేసిన వెంటనే సుకుమార్ సినిమాను మొదలు పెట్టనున్నారు. సుకుమార్ ప్రస్తుతం స్క్రిప్ట్ సహా ఇతర ఫార్మాలిటీలపై పని చేస్తున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో సుకుమార్- చరణ్ సినిమా చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. అలా ఎటువంటి మార్పు లేకుండా ప్రణాళికలను మార్చుకోకుండా, తన షెడ్యూల్ కు కట్టుబడి ఉండాలని చరణ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.



# ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విజయ్ దేవరకొండ

యూత్ లో మంచి క్రేజ్ ఉన్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ ఆసుపత్రిపాలయ్యారు. ఆయన డెంగీ జ్వరంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. విజయ్ కు సంబంధించిన సమాచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో, ఆయన అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. విజయ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. విజయ్ దేవరకొండ సినిమాల విషయానికి వస్తే... ఆయన తాజా చిత్రం 'కింగ్ డమ్' ఈ నెల 31న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో ఆయన సరసన భాగ్యశ్రీ బోర్సే నటించగా... సత్యదేవ్ కీలక పాత్రను పోషించారు. మరోవైపు, బాలీవుడ్ లో రణవీర్ సింగ్ నటిస్తున్న 'డాన్ 3' సినిమాలో విలన్ పాత్ర కోసం విజయ్ ను చిత్ర నిర్మాతలు సంప్రదించారు. అయితే, ఈ ఆఫర్ కు విజయ్ ఓకే చెప్పారా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

# 'విశ్వంభర' స్టోరీ లైన్ ఇదే: దర్శకుడు వశిష్ఠ



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బింబిసారా ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ హల్‌చల్ చేశాయి. అయితే, తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ ఏంటో చెప్పేశారు. వశిష్ఠ మాట్లాడుతూ... "మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటివరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచిన విధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం %ొ% ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళతాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?" అనేదే ఈ సినిమా స్టోరీ అని దర్శకుడు వివరించారు. ఇక, వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు స్టోరీ లైన్ కూడా చెప్పేశారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం మెగా ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేమికులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయని సమాచారం. ఇందులో భాగంగానే ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్న తపనతో పనిచేస్తున్నట్లు వశిష్ఠ ఇప్పటికే వెల్లడించారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని, చిరును ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని ఆయన అన్నారు. కాగా, ఈ మూవీలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్న విషయం తెలిసిందే

# అక్షయ్ కుమార్ ఉదారత.. 650 మంది స్టంట్‌మ్యాన్‌లకు ఇన్సూరెన్స్

ఈ నెల 13న దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న 'వేట్టువం' సినిమా సెట్‌లో స్టంట్‌మ్యాన్ ఎస్ఎం రాజు ప్రమాదవశాత్తూ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషాదకర ఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న స్టంట్‌మ్యాన్‌లు, స్టంట్‌వుమెన్‌ల భద్రతా సమస్యలను బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇండియాలో ఉన్న సుమారు 650 మంది స్టంట్‌మ్యాన్‌లు, స్టంట్‌వుమెన్‌లకు ఇన్సూరెన్స్ చేయించారు. దీంతో అక్షయ్ మంచి మనసు పట్ల ప్రశంసలు కురుస్తున్నాయి.

సినిమా సెట్‌లో రాజు విషాద మరణంతో ఆందోళన చెందిన అక్షయ్ కుమార్ వందలాది మంది సిబ్బందికి ఇలా ఆరోగ్య, ప్రమాద కవరేజీని అందించారు. 'ఓఎంజీ 2', 'ధడక్ 2', 'జిగ్రా'చిత్రాలకు పనిచేసిన ఒక అనుభవజ్ఞుడైన స్టంట్ ప్రొఫెషనల్ అక్షయ్ ఉదారతకు కృతజ్ఞతలు తెలిపారు. హిందూస్తాన్ టైమ్స్‌తో ఆయన మాట్లాడుతూ, "అక్షయ్ సార్‌కు ధన్యవాదాలు. బాలీవుడ్‌లో దాదాపు 650 నుంచి 700 మంది స్టంట్‌మెన్, యాక్షన్ సిబ్బంది ఇప్పుడు బీమా పరిధిలోకి వచ్చారు. ఈ పాలసీలో రూ. 5 నుంచి రూ. 5.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స ఉంటుంది. గాయం సెట్‌లో జరిగినా లేదా వెలుపల జరిగినా" అని అన్నారు.

